క్లుప్తంగా

నేడు సామాజిక తనిఖీ

సదుం: ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఏపీఓ శివశంకర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రూ. 29.04 కోట్ల వ్యయంతో చేపట్టిన 1,534 పనుల నివేదిక వివరాలను సభలో వివరించనున్నట్లు వెల్లడించారు.

కలెక్టర్‌తో జెడ్పీటీసీ సభ్యుడి భేటీ

చౌడేపల్లె: కలెక్టర్ షణ్మోహన్‌ను జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు సోమవారం కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలో సాగుతున్న అభివృద్ధి పనులు, నిధుల మంజూరుపై చర్చించారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు

పుంగనూరు: పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశానికి బాలికలు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ భారతి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ 3 నుంచి 10 తరగతి వరకు అడ్మిషన్లు ఇస్తున్నామన్నారు. విద్యార్థినులకు ఉచిత విద్య, భోజనం, వసతి కల్పించనున్నట్లు వివరించారు. ఆసక్తి గల బాలికలు తమ దరఖాస్తులను నేరుగా పాఠశాలలో అందించాలని సూచించారు.

ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

సదుం: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సోమవారం స్థానిక జెడ్పీహైస్కూల్‌లో సోషియల్ ఆడిట్‌పై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల పనితీరు, మౌలిక సదుపాయాల కల్పన వివరాలను యాప్‌లో నమోదు చేయడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎల్ఎస్ కో–ఆర్డినేటర్ అజయ్‌కుమార్‌రెడ్డి, ఎంఈఓ శ్రీరాములు, రిసోర్స్‌పర్సన్ బాబు, శశికుమార్ పాల్గొన్నారు.

వాహనాల వేలం రేపు

గంగవరం: వివిధ కేసుల్లో సీజ్ చేసిన 4 బైక్‌లు, ఒక కారును బుధవారం వేలం వేయనున్నట్లు ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ వద్ద నిర్వహించే వేలంలో పాల్గొనేవారు డిపాజిట్ చెల్లించాలని సూచించారు.

ద్రవిడ వర్సిటీ మాజీ వీసీకి నివాళి

కుప్పం: ద్రవిడ వర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ రవ్వా శ్రీహరి చిత్రపటానికి సోమవారం ఘనంగా నివాళులర్పించారు. వీసీ తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధికి శ్రీహరి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆయన రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ వేణుగోపాల్‌రెడ్డి, రెక్టార్ అనురాధ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగంపై సదస్సు

పుంగనూరు: పట్టణంలోని జేఎండీ కల్యాణ మండపంలో మంగళవారం ఉదయం 9 గంటలకు విద్యుత్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు డీఈ రవికుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాదేశాల మేరకు ఎస్పీడీసీఎల్ ఎస్ఈ కృష్ణారెడ్డి, ఈఈ విజయన్ హాజరయ్యే ఈ సదస్సులో రైతులు అందరూ పాల్గొనాలని కోరారు.

భూసార పరీక్షలు తప్పనిసరి

పుంగనూరు: రైతులు తప్పనిసరిగా తమ పొలాలకు భూసార పరీక్షలు చేయించుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శశికళ తెలిపారు. సోమవారం చదళ్ల గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ నీటి సంరక్షణతో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. శాస్త్రవేత్తలు చందన, ప్రభాకర్‌రెడ్డి, రైతులు బాలచంద్రారెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

కల నెరవేరింది


అవార్డు చూపుతున్న సర్పంచ్ అరుణ

పెద్దపంజాణి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కేటాయించడంతో తొలిసారి సర్పంచ్‌గా అవకాశం వచ్చిందని రాయలపేట సర్పంచ్ అరుణ తెలిపారు. పరిశుభ్రత, పచ్చదనం విభాగంలో ఉత్తమ పంచాయతీగా రాయలపేట ఎంపికవడంతో కలనెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.

నేటి నుంచి మృత్యుంజయేశ్వరుని బ్రహ్మోత్సవాలు

చౌడేపల్లె: స్థానిక బజారువీధిలోని అభీష్టద మృత్యుంజయేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను మంగళవారం నుంచి నిర్వహించనున్నట్లు అర్చకుడు రాజశేఖర దీక్షితులు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 25న అంకురార్పణ, 26న ధ్వజారోహణం, రాత్రి సింహవాహనసేవ, 27న యాళివాహనసేవ, 28న శేషవాహనసేవ, 29న రావణవాహనసేవ, 30న నందివాహనసేవ, మే1న కల్యాణోత్సవం, గజవాహనసేవ, 2న రథోత్సవం, 3న అశ్వవాహనసేవ, 4న హంసవాహనసేవ, ధ్వజావరోహణం, 5న ప్రథమశయనోత్సవం, 6న ద్వితీయ శయనోత్సవం, 7న ఊంజల్‌సేవ నిర్వహించనున్నట్లు వివరించారు.

పల్లెసేవకు పురస్కారం

- ఉత్తమ పంచాయతీలకు అవార్డులు
- సర్పంచ్‌లకు అభినందనలు తెలిపిన నేతలు, అధికారులు
- ఇదే స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలని పిలుపు


సర్పంచ్ జయప్రదకు ఉత్తమ అవార్డు అందిస్తున్న కలెక్టర్ షణ్మోహన్, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు


గుండుగల్లు సర్పంచ్‌ను సత్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పల్లెసీమలే దేశానికి పట్టుగొమ్మలు.. గ్రామీణమే నవీన భారతావనికి నాంది.. పంచాయతీలు అభివృద్ధి పథంలో పయనిస్తేనే దేశాభివృద్ధి సాధ్యం.. ఇదే స్ఫూర్తితో జిల్లాలోని పలువురు సర్పంచ్‌లు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తిస్తున్నారు. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పంచాయతీలను ఉత్తమంగా తీర్చిదిద్దుతున్నారు. పల్లెవాసులకు పకడ్బందీగా మౌలిక వసతులు కల్పిస్తున్నారు. పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తున్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తున్నారు. అద్భుత పనితీరును కనబరచి పంచాయతీరాజ్ దివస్ నాడు ఉత్తమ పురస్కారాలను కైవసం చేసుకున్నారు. ఎన్నుకున్న ప్రజల ఆకాంక్షల మేరకు ఆయా పంచాయతీలను ప్రగతిపథంలో నడిపిస్తున్నారు.

– పుంగనూరు/ పలమనేరు/రొంపిచెర్ల/ సదుం/సోమల/ పులిచెర్ల/ చౌడేపల్లె/ వి.కోట/ గుడుపల్లె

– పుంగనూరు మండలంలోని ఏతూరు, మాగాండ్లపల్లె ఉత్తమ పంచాయతీలుగా ఎంపికయ్యాయి. సర్పంచ్ జయప్రద అవార్డు అందుకున్నారు.

- రొంపిచెర్ల మండలం గానుగచింత, రొంపిచెర్ల ఉత్తమ పంచాయతీలుగా ఎంపికవడంతో సర్పంచ్‌లు హేమలత, ఇబ్రహీంఖాన్ పురస్కారం అందుకున్నారు.
- సదుం మండలం ఎర్రాతివారిపల్లె సర్పంచ్ కళావతి ఉత్తమ పురస్కారాన్ని కైవసం చేసుకున్నారు.
- సోమల మండలం కామిరెడ్డిగారిపల్లెను పిల్లల స్నేహపూర్వక పంచాయతీగా అధికారులు ఎంపిక చేశారు.ఈ మేరకు సర్పంచ్ శ్రీదేవి అవార్డు అందుకున్నారు.
- పులిచెర్ల(కల్లూరు) మండలంలో ఉత్తమ పంచాయతీలుగా కల్లూరు, పులిచెర్ల ఎంపికయ్యాయి. పరిశుభ్రత, హరిత పంచాయతీగా కల్లూరు. సమృద్ధిగా నీటివనరులున్న పంచాయతీగా పులిచెర్ల పురస్కారాలను కైవసం చేసుకున్నారు. సర్పంచులు షుకూర్, రాణెమ్మ ప్రభాకర్ ప్రశంసాపత్రాలు అందుకున్నారు.
- చౌడేపల్లె మండంంలోని చౌడేపల్లె, దిగువపల్లె, లద్దిగం పంచాయతీలకు ఉత్తమ పురస్కారాలకు ఎంపికయ్యాయి. సర్పంచ్‌లు కృష్ణారెడ్డి, సోని , ఉప సర్పంచ్ అల్తాఫ్ అవార్డులను స్వీకరించారు.
- పలమనేరు మండలంలోని సముద్రపల్లె ఆరోగ్య పంచాయతీల విభాగం, సమృద్ధి నీటి వనరులకు సంబంధించి కొలమాసనపల్లె పంచాయతీలు అవార్డుకు ఎంపికయ్యాయి. సర్పంచులు తిరుమలేష్, గోవిందుస్వామి పురస్కారాలు అందుకున్నారు. అలాగే సముద్రపల్లె సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ మురళీనాథ్ ఉత్తమ సేవా పురస్కారం కైవసం చేసుకున్నారు.
- వి.కోట మండలంలోని వి.కోట, కుంభార్లపల్లె, పెద్దభర్నిపల్లె పంచాయతీలు అవార్డులకు ఎంపికయ్యాయి. సర్పంచ్‌లు పీఎన్ లక్ష్మి, సుభాష్, శ్రీనివాసులు పురస్కారాలు అందుకున్నారు.
- గుడుపల్లె మండలంలోని సోడిగానిపల్లె పంచాయతీకి ఉత్తమ అవార్డు లభించింది. సర్పంచ్ సుశీలమ్మ పురస్కారం అందుకున్నారు.


ఇబ్రహీంఖాన్


హేమలత


కళావతి


సుశీల


సుభాష్


శ్రీనివాసులు



వెల్ఫేర్ సెక్రటరీ మురళీనాథ్, సర్పంచ్‌లు తిరుమలేష్, గోవిందస్వామి

చలివేంద్రం ఏర్పాటు

పుంగనూరు: పట్టణంలోని ఇందిరా సర్కిల్‌లో ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ కమిటీ సభ్యులు రాజు, అశోక్ సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటసుబ్బయ్య, దళిత నాయకులు నరసింహులు, పెంచుపల్లి కృష్ణ, శ్రీనివాసులు, గంగాధర్, గంగప్ప పాల్గొన్నారు.

ఇంటింటా ‘జగనన్నే మా భవిష్యత్


బుక్‌లెట్ అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

పలమనేరు: పట్టణంలోని అన్ని సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సోమవారం ఈ మేరకు పార్టీ నేతలు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శాంతి రమేష్, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్న కుటుంబంపై తమ్ముడి ఫిర్యాదు

సోమల: మండలంలోని కందూరు పంచాయతీ తొప్పన్నగారిపల్లెకు చెందిన చలపతి తనపై అన్న వెంకట మల్లయ్య, కుటుంబ సభ్యులు దాడి చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇరువురి మధ్య భూతగాదాలు ఉన్నాయని, ఈ క్రమంలో 20వ తేదీన పొలం నుంచి వస్తుండగా వెంకటమల్లయ్య ,భార్య సుబ్బలక్ష్మమ్మ ,కుమార్తె అరుణమ్మ, కుమారుడు రమణ అతని భార్య నిర్మల, కుమార్తె అపర్ణ, గాయత్రిలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మారుతి తెలిపారు.

రాయితీపై మోటారుసైకిళ్ల పంపిణీ


వాహనలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపల విక్రేతలకు ఐస్‌బాక్సుతో కూడిన మోటార్‌సైకిళ్లను సోమవారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వెంకటేగౌడ చేతులమీదుగా ఆరుగురు లబ్ధిదారులకు బైక్‌లను అందజేశారు. రూ.75వేల విలువైన వాహనాలను బీసీలకు రూ.30వేలు, ఎస్సీలకు రూ.45వేల రాయితీతో అందించారు. ప్రభుత్వం చేయూతను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ జాఫర్, మాజీ కన్వీనర్ మండీసుధా, గంగవరం, పెద్దపంజాణి కన్వీనర్లు మోహన్‌రెడ్డి, బాగారెడ్డి, ఎంపీపీ రెడ్డెప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్లు చాన్మాకమాల్, కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు, నాయకులు మురళీకృష్ణ, చెంగారెడ్డి, రఘునాథ్, రహీంఖాన్, శ్యామ్, శ్యామ్ సుందర్‌రాజు, బాబు, రాజేష్,రమేష్ రెడ్డి, జమీలా ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ పయణి పాల్గొన్నారు.

‘ఉపాధి’పై అవగాహన

సోమల: స్థానిక చాకలివీధిలో రైతులు, కూలీలకు ఉపాధి హామీ పథకంపై ఎంపీడీఓ నాగరాజా సోమవారం అవగాహన కల్పించారు. రేషన్ కార్డే జాబ్‌కార్డు పొందేందుకు అర్హతన్నారు. అలాగే 18 ఏళ్లు నిండివారు జాబ్‌కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. కూలీలకు వంద పనిదినాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సన్న, చిన్నకారు రైతులు ఉపాధి కింద మామిడి తోటలు పెంపకం చేపట్టవచ్చని వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరయ్య, ఏపీఓ దినకర్ బాబు, జేఈ రెడ్డప్ప పాల్గొన్నారు.

వెటర్నరీ కళాశాలకు స్థల పరిశీలన

సదుం: ఎర్రాతివారిపల్లె మార్గంలోని జగనన్న లేఅవుట్ సమీపంలో వెటర్నరీ కళాశాల భవన నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలాన్ని ఏపీఈడబ్ల్యూఐసీడీ ఈఈ శివప్రసాద్ సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కళాశాల భవన నిర్మాణానికి పది ఎకరాలు సేకరించామని, త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీటీ కుమార్, ప్రిన్సిపల్ యశిష్ఠ, ఆర్ఐ ప్రసాద్, సర్వేయర్ ఉమాశంకర్ పాల్గొన్నారు.

గడప గడపలో ‘సంక్షేమ’ వెలుగులు


ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పంరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనతో గడప గడపలో సంక్షేమ వెలుగులు నిండాయని ఎమ్మెల్సీ భరత్ తెలిపారు. సోమవారం మండలంలోని నూలుకుంట ఎస్సీ కాలనీ, మదనపురం, దెయ్యాలవంక గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొన్నారు. 297 ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సంక్షేమ బావుటా బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా, పేదరికమే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో అన్నింటా అవినీతే ఉండేదని ఆరోపించారు. పేపర్ మీద తప్ప క్షేత్రస్థాయిలో ఒక్కటీ ప్రజలకు చేరలేదని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సమపాళ్లలో జనానికి చేరుతున్నాయని, అందుకే మళ్లీ నువ్వే రావాలి జగన్ అంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ఏడీఎస్ శరవణ, కృష్ణమూర్తి, మురుగేష్, శీను పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డి చొరవతో అభివృద్ధి


మాట్లాడుతున్న ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి

రొంపిచెర్ల: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో శరవేగంగా అభివృద్ధి పనులు సాగుతున్నట్లు ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి తెలిపారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.20కోట్లు వెచ్చించి గానుగచింత ఏటి చెరువు కాలువ నుంచి పలు చెరువులకు నీరు మళ్లించేందుకు పనులు చేపట్టామన్నారు. అలాగే నాలుగు విద్యుత్ సబ్ స్టేషన్లను మంత్రి మంజూరు చేశారని తెలిపారు. రూ.35 కోట్లతో బండబళ్లవంక ప్రాజెక్టు పనులు చురుకుగా సాగుతున్నాయని వెల్లడించారు. పేదలకు భూములు పంపిణీ చేసేందుకు రికార్డులు సిద్ధం చేయాలని ఆదేశించారు. రూ.25 కోట్లతో మల్లెలక్రాస్ నుంచి రంగన్నగారిగడ్డ వరకు డబుల్ రోడ్డు నిర్మించనున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్ రెడ్డి తెలిపారు. హైవే భూ సేకరణలో బండకిందపల్లె పాఠశాల పోయిందని, పునర్నిర్మాణానికి మంజూరు చేసిన రూ.26 లక్షలకు అదనంగా మరో రూ.50 లక్షలు మంజూరు చేయాలని ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీ కోరారు. సమావేశంలో వైద్యాధికారి దినేష్‌కుమార్ నాయక్, సింగిల్‌విండో అధ్యక్షుడు దేవులపల్లె హరినాథరెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, డీటీ వెంకటరమణారెడ్డి, ఏఓ సుధారాణి, ఎంపీటీసీ సభ్యులు నూలు రెడ్డెప్ప, విజయశేఖర్, సర్పంచ్‌లు సుధారాణి, హేమలత, నాగిరెడ్డి, రమణయ్య, అన్సర్‌బాషా పాల్గొన్నారు.

సాంకేతికతపై అవగాహన అవసరం

సదుం: వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన అవసరమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక సీఎల్ఆర్‌సీ భవనంలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం , భారత వ్యవసాయ పరిశోధన మండలి వారు అవగాహన సమావేశం నిర్వహించారు. ఆదాయాన్ని రెట్టింపు చేసే సాంకేతిక వ్యవసాయ పద్ధతులను రైతులకు వివరించారు. ఆరు రోజుల పాటు కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. మంగళవారం ఉద్యానపంటల సాగుపై అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లప్ప, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, కేవీకే సమన్వయకర్త మల్లీశ్వరి, సుధారాణి, వాటర్ షెడ్ పీఓ శోభారాణి, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, సోమల వైస్ ఎంపీపీ సయ్యద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి కోనేటిరాయుని బ్రహ్మోత్సవాలు

గంగవరం: కీలపట్ల కోనేటిరాయస్వామివారి బ్రహ్మోత్సవాలను 27వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు టెంపుల్ ఇన్‌స్పెక్టర్ గజేంద్ర సోమవారం తెలిపారు. 28నధ్వజారోహణం, శేషవాహనసేవ, 29న తిరుచ్చి ఉత్సవం, హంసవాహనసేవ, 30న సింహ వాహనసేవ, ముత్యపుపందిరి , 1న కల్పవృక్షం, సర్వభూపాల వాహనం , 2న మోహినీ ఉత్సవం, కల్యాణోత్సవం, గరుడసేవ, 3న హనుమంత వాహనం, గజవాహనసేవ, 4న సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం, 5న రథోత్సవం, 6న చక్రస్నానం, ధ్వజావరోహణం, 7న పుష్పయాగం నిర్వహించనున్నట్లు తెలిపారు.

విద్యుత్ కంచె వేస్తే కేసులు

పలమనేరు: అడవి జంతువుల నుంచి రక్షణ పేరిట పొలాలకు విద్యుత్ కంచె ఏర్పాటు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడేందుకు కరెంట్ ఉచ్చులు ఏర్పాటు చేసి పలువురి ప్రాణాలను బలిగొంటున్నారని మండిపడ్డారు. ఈ ప్రాంతంలోని వేటగాళ్లను త్వరలోనే బైండోవర్ చేయనున్నట్లు వెల్లడించారు.


డీఎస్పీ సుధాకర్‌రెడ్డి

రామకుప్పం: విద్యుత్ కంచె వేసిన పొలం యజమానులపై కేసు లు నమోదు చేస్తామని ఎస్ఐ కృష్ణయ్య హెచ్చరించారు.

గుడుపల్లె: విద్యుత్ కంచె వేస్తే చర్యల తప్పవని ఎస్ఐ లక్ష్మీకాంత్ స్పష్టం చేశా రు.

సదుం: రైతులు తమ పొలాలకు విద్యుత్ కంచెలను ఏర్పాటు చేయకూడదని ఎస్ఐ మారుతి తెలిపారు.

కోదండరాముని ఉత్సవాలు

గంగవరం: మండలంలోని గుండుగల్లులో వెలసిన శ్రీకోదండరామభద్రస్వామి ఉత్సవాలను మంగళవారం నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ పదిరోజులపాటు ఉత్సవాలు జరిపించనున్నట్లు వెల్లడించారు. స్వామివారికి వివిధ వాహన సేవలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా పంచాయతీరాజ్ దివస్


సదుం: ప్రశంసాపత్రాలు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి

పుంగనూరు: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ రాజేశ్వరి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగాన్ని తిలకించారు. కార్యక్రమంలో పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహులు, ఆర్టీసీ మజ్దూర్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి రామకృష్ణారెడ్డి, బాబు, నంజుండప్ప, కో–ఆప్షన్ మెంబర్ బాబ్‌జాన్ తదితరులు పాల్గొన్నారు.

సోమల: ఎంపీపీ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో గాంధీ,అంబేడ్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణంరెడ్డి, ఎంపీడీఓ నాగరాజా, వైస్ ఎంపీపీ సయ్యద్‌బాషా, తిమ్మినాయనిపల్లె సర్పంచ్ సురేంద్రరెడ్డి, మాజీ సర్పంచ్ బాబు, వైఎస్సార్‌సీపీ నేతలు సురేంద్ర, ఆటోప్రసాద్, ఏపీఓ దినకర్‌బాబు, ఏఈలు ఆనంద్, అనూష పాల్గొన్నారు.

సదుం: ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. ఉత్తమ పంచాయతీలుగా ఎంపికయిన జోగివారిపల్లె, చెరుకువారిపల్లె, ఎర్రాతివారిపల్లె, బూరగమంద, మొరవపల్లె, కంభంవారిపల్లె, పాలమంద, చింతలవారిపల్లె, ఊటుపల్లె, రెడ్డివారిపల్లె, సదుం సర్పంచ్‌లకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి పురస్కారాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, ఎంపీడీఓ వరప్రసాద్ పాల్గొన్నారు.

గంగవరం: ఎంపీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ దివస్ నిర్వహించారు. ఉత్తమ అవార్డు గ్రహీతలు గుండుగల్లు, మామడుగు, దండపల్లి, గంద్రాజుపల్లి పంచాయతీల సర్పంచులు రమణ, భాస్కర్‌రెడ్డి, బీరుగాడు, మల్లికార్జునను ఘనంగా సత్కరించారు.

బైరెడ్డిపల్లె: మండల పరిషత్ కార్యాలయం వద్ద పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రూప, సర్పంచులు వెంకటేష్, రాజప్ప, బాలకృష్ణగౌడ్, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, వినాయకం పాల్గొన్నారు.

వి.కోట: ఎంపీపీ యువరాజు ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ దివస్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహేష్, ఏపీఓ అశోక్‌రెడ్డి, హెచ్ఎం ఇలియాజ్, మండల మహిళా అధ్యక్షురాలు శశికళ, వార్డు మెంబర్ కుమార్‌రాజా పాల్గొన్నారు.

శాంతిపురం: మండల సచివాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, ఎంపీడీఓ హేమమాలిని, తహసీల్దార్ లోకేశ్వరరావు, ఏఓ అప్పోజీ పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెప్ప, జెడ్పీటీసీ సభ్యుడు సుష్మకీర్తి, పార్టీ మండల కన్వీనర్ బాగా రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్, వైస్ ఎంపీపీ జీడీ బాబు, పీఏసీఎస్ చైర్మన్ ఓబుల్ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, జేసీఎస్ మండల కన్వీనర్ పృథ్వీనాథ్, అగ్రికల్చర్ బోర్డు మండల చైర్మన్ వెంకటమణారెడ్డి పాల్గొన్నారు.

కుప్పంరూరల్: పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సచివాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఝాన్సీగిరిప్రసాద్, సచివాలయ ఉద్యోగులు రంజిత్, గణపతి పాల్గొన్నారు.




పుంగనూరులో ప్రధాని ప్రసంగాన్ని ఆలకిస్తున్న భాస్కర్‌రెడ్డి, అమరనాథరెడ్డి, బైరెడ్డిపల్లెలో వేడుకలు నిర్వహిస్తున్న నేతలు, వి.కోటలో..

నేడు ముదరందొడ్డిలో ‘గడప గడపకు’

వి.కోట: మండలంలోని ముదరందొడ్డి పంచాయతీలో మంగళవారం నుంచి రెండు రోజులపాటు గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ఎంపీపీ యువరాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ పాల్గొంటారని, అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరుకావాలని స్పష్టం చేశారు.

వేడుకగా వసంతోత్సవం

సోమల: స్థానిక స్వయంభేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఘనంగా వసంతోత్సవం (ఉట్ల తిరుణాల) నిర్వహించారు. ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన పెద్ద మానును ఎక్కి పైనున్న ప్రసాదాలు, నగదును కైవసం చేసుకునేందుకు యువకులు పోటీపడ్డారు. ఉత్సవం అనంతరం శివపార్వతులకు గ్రామోత్సవం జరిపించారు. పెద్దసంఖ్యలో భక్తులు ఆదిదంపతులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో మెరుగైన వైద్యం



బైరెడ్డిపల్లె: వైఎస్సార్ ఫ్యామిలీ డాక్టర్ కింద గ్రామాల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు వైద్యాధికారి శాలిని తెలిపారు. సోమవారం మండలంలోని బాపలనత్తం, బెల్లంమడుగు గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రమ్మ పాల్గొన్నారు.